దసరా సంబురం..



ఖమ్మంగాంధీచౌక్: జమ్మిబండ వద్ద పారువేట కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగను ప్రజలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. ఇళ్లకు మామిడి తోరణాలు, బంతిపూల దండలతో కొత్త అందాలు తీసుకొచ్చారు. ఇళ్లలో ప్రత్యేక పూజలు చేసి ఇష్టమైన దేవాలయాలకు వెళ్లి, నైవేద్యాలు సమర్పించారు. ప్రత్యేకమైన శమీ పూజలు చేశారు. రామణాసురుడి వధ నిర్వహించారు. పలుచోట్ల ఆయుధపూజ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా నవరాత్రులు పూజలందుకున్న అమ్మవారి విగ్రహాలకు ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



స్తంభాద్రి గుట్టపై నుంచి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని నగర వీధుల్లో పల్లకిపై ఊరేగిస్తున్న దృశ్యం



ఖమ్మంగాంధీచౌక్: స్తంభాద్రి దేవస్థానంలో పూజలు చేస్తున్న మంత్రి తుమ్మల



ఖమ్మంవన్‌టౌన్: వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంత్రి పొంగులేటి..



నేలకొండపల్లిలో..



జమ్మిబండపై అమ్మవారికి పూజలు ..



ఖమ్మంఅర్బన్: మధురానగర్‌లో..



గుట్టలబజార్‌లో ప్రత్యేక హోమం..



రఘునాథపాలెం: బూడిదంపాడులో..



తిరుమలాయపాలెం: పిండిప్రోలులో..



అమ్మవారి శోభయాత్ర..



తిరుమలాయపాలెం: పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహిస్తున్న ఎస్సై జగదీష్



రోటరీనగర్‌లోని రాజ రాజేశ్వరీ దేవాలయంలో అమ్మవారు..

క్లుప్తంగా

పేదలకు దుస్తుల పంపిణీ



దుస్తులను పంపిణీ చేస్తున్న ఎంపీ

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని గాంధీచౌక్ శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శనివారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మందిర అధ్యక్ష, కార్యదర్శులు వేములపల్లి వెంకటేశ్వరరావు, అర్వపల్లి నిరంజన్, కురువెళ్ల జగన్మోహన్ రావు, పీవీడీ ప్రసాద్, కె సూర్యనారాయణ పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం భట్టికి వినతి



వినతిపత్రం అందజేస్తున్న సైదులు

ఖమ్మం సహకారనగర్: 317జీఓతో కొందరు ఉపాధ్యాయులు, ఉద్యోగులు జిల్లా స్థాయి పోస్టులైనప్పటికీ సుదూర ప్రాంతాలకు వెళ్లారని, వారి ఇబ్బందులను గుర్తించి జిల్లాలకు కేటాయించేలా చూడాలని ఎస్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు ఆధ్వర్యంలో బాధితులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఆదివారం విన్నవించారు. ఈ సందర్భంగా బాధిత ఉపాధ్యాయ, ఉద్యోగులు మాట్లాడుతూ తమను యథావిధిగా జిల్లాలకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దుప్పటి రవికుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ పోరాట పాట ఆవిష్కరణ



పాటను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: పీడీఎస్‌యూ 50 ఏళ్ల పోరాట చరిత్రపై ప్రముఖ ప్రజా రచయిత కోమీరా వెంకన్న రాసిన పోరాటపాటను ఆదివారం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు నాగన్న, కాకి భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ... పీడీఎస్‌యూ 50 సంవత్సరాల వార్షికోత్సవ గోల్డేన్ జూబ్లీ జరుపుకోవటం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల అశోక్, రాయల రవికుమార్, మనోహర్, సుగుణరావు, ఝాన్సీ, పృథ్వీ, మంద సురేష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	దేవర
వినోద	విశ్వం, వెట్టియన్ హంటర్
సాయిరాం	విశ్వం, స్వాగ్
ఆదిత్య	జోకర్, దక్షిణ,
	రాంనగర్ బన్ని
శ్రీనివాస	వెట్టియన్ హంటర్
సినీ గెలాక్సీ	మా నాన్న సూపర్ హీరో

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	60	బచ్చలికూర	3
వంకాయ	50		20
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	54		20
కాకర	46	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	56	తోటకూర	3
దొండ	30		20
పొట్లకాయ	60	గోంగూర	5
చిక్కుడు	80		20
గోరుచిక్కుడు	50	మెంతికూర	2
క్యాబేజీ	26		20
క్యాలీఫ్లవర్	35	కొత్తిమీర	1
ఆలుగడ్డ	40		50
చామగడ్డ	38	పుదీన	1
క్యారెట్	54		25
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



అభివాదం చేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: సంచార ముస్లింలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంచార ముస్లింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం బైపాస్ రోడ్డులో సంచార ముస్లింల హక్కుల అవగాహన సదస్సు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అలీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఫౌండర్ ఎండీ.షబ్బీర్ మాట్లాడుతూ... ముస్లింల వత్తులు అయిన రాళ్లు కొట్టడం, భిక్షాటన చేయటం, గారడి, పాముల ఆటలు తదితర వత్తులు అంతరించిపోతున్న తరుణంలో సంచార యువతకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నజీర్, కార్యదర్శి గాబుడెన్‌ఖాన్, కోశాధికారిగా ఇమాం, ఉపాధ్యక్షుడిగా నాగుల్‌మీరా, ఖదార్, సహాయ కార్యదర్శిగా మౌలాలి, యూత్ ప్రెసిడెంట్‌గా గౌసుద్దీన్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సదస్సులో బాబు, అక్బర్, మీయ, సలీం, హుస్సేన్, అల్లాబక్షి, ఇమామ్, సుభాని, నవాబ్, సత్తార్, జాని, మీరా జావెద్, ఇజాజ్,అలీం తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన మండపానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న అర్చకులు

ఖమ్మంఅర్బన్: పదో డివిజన్‌లోని చైతన్య నగర్ బైపాస్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మిస్తున్న శ్రీధర్మ శాస్తా (అయ్యప్ప స్వామి) దేవాలయ సమీపంలో అన్నదాన మండపం ఏర్పాటు చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు శ్రీ ధర్మశాస్త అన్నదాన సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అన్నదాన పీఠానికి బ్రహ్మశ్రీ పక్కతిల్లం నారాయణ నంబూద్రి భూమి పూజ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మేకల హనుమంతరావు మాట్లాడుతూ... ఈ ఏడాది అక్టోబర్ 30 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రతీరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటల వరకు ఎంతమంది అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి అట్లూరి మధు, కోశాధికారి టి.వి. పుల్లంరాజు, సభ్యులు చంద్ర కిషోర్, సరిపుడి నాగేశ్వరరావు, వేజెండ్ల రవీంద్ర బాబు, మేకల రవికుమార్, సరిపడి గోపి సందేశ్, మేడుదల దర్గా, గండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

నేలకొండపల్లి: వృద్ధుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మంగాపురంతండాకు చెందిన భూక్యా సేవియా ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆస్పత్రికి తరలించారు. కాగా ఆత్మహత్యాయత్నంకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

డాబా పై నుంచి పడి వృద్ధుడికి గాయాలు

నేలకొండపల్లి: ప్రమాదవశాత్తు డాబాపై నుంచి పడి వృద్ధుడికి గాయాలైన ఘటన మండలంలోని మంగాపురం తండాలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన మాళోవత్ గోపా తన ఇంటి డాబా పైకి ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గోపాను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

నేలకొండపల్లి: మండలంలోని బోదులబండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులంతా పాఠశాల ఆవరణలో కలియతిరిగి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వేదికపై ఆటా, పాటలతో సందడి చేశారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అనంతు నవీన్, తుమ్మా ఉపేందర్, వీరభద్రం, గొనె వెంకటేశ్వర్లు, పరకాల శ్రీనివాస్, కలకోట నవీన్, వీసం ఉమా, స్వప్న, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్‌లో అప్రమత్తంగా ఉండాలి



ట్రాక్టర్‌ను విడుదల చేస్తున్న ఏసీపీ, సీఐ

ఖమ్మంఅర్బన్: డ్రైవింగ్ సమయంలో నిత్యం అప్రమత్తంగా ఉంటే చాలా వరకు ప్రమాదాలను అరికట్టవచ్చిని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు లేకుండా వాహనం ఎట్టి పరిస్థితిలో నడపొద్దని నగర ఏసీపీ రమణమూర్తి అన్నారు. నగరంలోని శ్రీశ్రీసర్కిల్ జంక్షన్‌లోని వీవీసీ ట్రాక్టర్ షోరూంలో జాన్ డీర్ కంపెనీకి చెందిన క్యాబిన్ ఏసీ తొలి ట్రాక్టరును ఖమ్మం మార్కెట్‌లోకి దసరా పండుగను పురస్కరించుకొని శనివారం ఖమ్మం మార్కెట్‌లోకి నగర ఏసీపీ రమణమూర్తి, ఖమ్మం అర్బన్ సీఐ భానుప్రకాష్‌లు విడుదల చేసి మాట్లాడారు. పవర్‌ఫుల్ ఇంజన్‌తో ట్రాక్టర్ల విభాగంలో మార్కెట్లో తొలి క్యాబిన్ ఏసీతో తీసుకురావడం సంతోషతగ్గవిషయమన్నారు. వీవీసీ గ్రూప్స్ ఎండీ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ వర్చువల్‌గా మాట్లాడుతూ... జాన్‌డీర్‌లో ఉన్న ట్రాక్టర్లు ఎక్కువ మైలేజ్, మెయింటెనెన్స్ తక్కువగా ఉండి రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ..



పరామర్శిస్తున్న ఎంపీ

ఖమ్మంఅర్బన్: నగరంలోని బాలపేటకు చెందిన ప్రొఫెసర్ భూక్యా క్రిష్ణరాథోడ్ తల్లి మంగమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఆదివారం పరామర్శించారు. మంగమ్మ చిత్రపటంపై పూలు వేసి నివాళులర్పించారు. ఎంపీతో పాటు, నేషనల్ ఎస్టీ కమిషనర్ హుస్సేన్‌నాయక్ తదితరులు ఉన్నారు.

సాయిబాబా మృతి తీరనిలోటు

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రొఫెసర్ సాయిబాబా మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. 90 శాతం అంగవైకల్యం కలిగిన సాయిబాబాను చూసి బలమైన ప్రజాస్వామిక దేశంగా చెప్పుకునే బీజేపీ నేతలు భయపడి పదేళ్లు బంధించి ఉంచారని, సుధీర్ఘకాలంజైలులో ఉంచడం వలన ఆరోగ్యం చెడిపోయి సాయిబాబా మృతి చెందారని పేర్కొన్నారు. సాయిబాబా బాటలో పయనించి ప్రజా చైతన్యానికి కృషి చేయడమే సాయిబాబాకు మనమిచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు.

108 వాహనంలో ప్రసవం



బిడ్డను అందజేస్తున్న సిబ్బంది

నేలకొండపల్లి: పురిటినొప్పులు ఎక్కువ కావడంతో 108 వాహనంలోనే మహిళ ప్రసవించింది. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. ముదిగొండ మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన టి.రమ్యకు ఆదివారం నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు నేలకొండపల్లి 108 వాహనంకు సమాచారం అందించారు. ఈ మేరకు రమ్యను ఖమ్మం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రసవించింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్టు ఈఎంటీ తిరపయ్య, పైలెట్ ఆజీముద్దీన్‌లు తెలిపారు.

టీఎన్జీవోస్ రూరల్ కమిటీ ఎన్నిక



ఎన్నికపత్రం అందుకుంటున్న కమిటీ

తిరుమలాయపాలెం: టీఎన్జీటీస్ యూనియన్ కేంద్ర సంఘం ఆదేశాల మేరకు జిల్లా అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం రూరల్ యూనిట్ ఎన్నికలు తిరుమలాయపాలెంలో నిర్వహించారు. ఖమ్మం జూనియర్ కళాశాల లెక్చరర్ జాన్ పాటిల్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. వారం రోజుల ప్రక్రియ అనంతరం నామినేషన్లు రాకపోవడం, సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎస్‌కె.సైదులు, కార్యదర్శిగా గంధసిరి లింగమూర్తి, కోశాధికారిగా ఎం.వివేక్ తోపాటు మరో 12 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు అధికారి వెల్లడించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు ఎన్నిక పత్రాన్ని అందజేశారు. ఈ ఎన్నిక ఏకగ్రీవం కావడానికి సహకరించినందుకు ఆయన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

గేట్‌వాల్వ్‌ను చుట్టుకున్న పాము



గేట్‌వాల్వ్ వద్ద పాము..

నేలకొండపల్లి: పంచాయతీ ప్రజలకు తాగునీరు అందించేందుకు వెళ్లిన పంపు ఆపరేటర్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. మండలంలోని బైరవునిపల్లిలో పంపు ఆపరేటర్ గుడివాడ నాగేశ్వరరావు రోజు మాదిరిగానే నీరు ఇచ్చేందుకు వెళ్లగా గేట్‌వాల్వ్‌ను ఓ తాచుపాము చుట్టుకుంది. ఆపరేటర్ గ్రామస్తులను పిలవడంతో పామును కొట్టిచంపారు. ఇదిలా ఉండగా గేట్ వాల్ లోపల కూడా లైటింగ్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

ఇది పట్టదా..?



రైల్వే స్టేషన్ ఎదుట స్థలంలో నిలిచిన నీరు (ఇన్‌సెట్) కొత్త బస్టాండ్ వద్ద ..

ప్రభుత్వ ఖాళీ స్థలాలు తటాకాల్లా మారాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. నగరంలోని ప్రైవేట్ వ్యక్తులకు చెందిన ఖాళీ స్థలాల్లో నీరు నిలిస్తే వారికి నోటీసులు ఇస్తున్నారు. స్పందించకపోతే కార్పొరేషన్ ఆధ్వర్యంలో బాగు చేయించి.. జరిమానా విధిస్తున్నారు. అయితే ప్రభుత్వ స్థలాలు ఇదే పరిస్థితి ఉంటే మాత్రం మిన్నకుండిపోతున్నారు. రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న వైద్య ఆరోగ్యశాఖకు చెందిన స్థలంలో నిర్మాణానికి తవ్వకాలు చేపట్టారు. అయితే ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో ఆ కందకంలో నీరు నిలిచింది. నీరు చాలా రోజులుగా నిల్వ ఉండటంతో పాచి పట్టడంతోపాటు దోమలు ప్రబలాయి. వైద్య ఆరోగ్యశాఖకు చెందిన స్థలంలో ఈ పరిస్థితి ఉన్నా.. ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపించడం లేదు. ఇక నూతన బస్టాండ్ సమీపంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హోటల్ నిర్మాణం కోసం పెద్ద గుట్టను తవ్వగా పెద్ద కందకం ఏర్పడి వర్షాలకు నీరు నిల్వ ఉంది. అధికారులు మాత్రం వీటిని పట్టించుకోవడం లేదు.

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్